రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఇష్టంగా చదువుకోవాలి : డిఇఓ



ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో విజయకుమారి

**మేడ్చల్, జనవరి 7. ప్రభాతవార్త ః**
విద్యపై ప్రేమతో చదువుకుని విద్యార్థులు మంచి ఫలితాలను సాదించాలని డీఈవో విజయకుమారి విద్యార్థులకు సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఎంపికై గుండ్లపోచంపల్లి ప్రాథమిక పాఠశాలను డీఈవో సందర్శించి పనులను పర్యవేక్షించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడి పదో తరగతి విద్యార్థులను కలిసి40 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదువుకోవాలని, ఉపాధ్యాయులు చెప్పిన విదంగా విద్యనభ్యసించాలని సూచించారు. పాఠశాల సమయంలో సమయాన్ని వృదా చేయకుండా చదువు మీదనే ద్యాస ఉంచాలని తెలిపారు. అనంతరం జాయతీ స్థాయి రంగోత్స వం కార్యక్రమంలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో బంగారు పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్, విజయ్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకుశాపూర్‌లో భూ సమస్యలు పరిష్కరించాలని మంత్రిని కలిసిన బాధితులు



అంకుశాపూర్ గ్రామంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి మల్లారెడ్డిని కలిసిన బాధితులు.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త:**
మండలంలోని అంకుశాపూర్‌లో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని బాధితులు కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని సర్వేనెంబర్లు 171,172, 173, 210, 211, 193 తదితర సర్వేనెంబర్లలో గల భూమిలో నెలకొన్న సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ భూముల విషయమై గ్రామ బీఆర్ఎస్ నాయకులు కొమ్మిడి సత్యనారాయణ రెడ్డి, చింతకింది వేణుగోపాల్, అర్థ బుచ్చిరెడ్డిలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులపై విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి త్వరలో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని అన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

### పంచాయితీల్లో నిధులు లేక పట్నం బాట పడుతున్న ప్రజాప్రతినిధులు

**యాచారం, జనవరి 07 ప్రభాతవార్త**
గ్రామపంచాయితీల్లో ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు పదవీ కాలం దగ్గర పడుతుండడంతో చేసిన పనులకు నిధులు లేక సతమతమవుతున్నారు. సర్పంచ్‌లు నేటికీ నాలుగు సంవత్స రాలు పూర్తి చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూ క్రయ విక్రయాలు ద్వారా రిజిస్ట్రేషన్ ఆఫీసుల ద్వారా రావాల్సి న నిధులన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఖాతాలో వేసుకుని ఇతర పనులకు నిధులను దారి మళ్లించిన విషయం అందరికీ తెలిసిందే. సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు గ్రామపంచాయితీలో చేసిన అప్పులకు నిధులు లేక ఎక్కడి అప్పులు అక్కడే ఉండడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్క ప్రభుత్వం నుండి విడుదలైన నిధులన్నీ పాత ఖర్చుల కింద జమ చేయడంతో ప్రజాప్రతినిధులు ఆందోళన బాట పట్టారు. అధికంగా అధికార పార్టీ ప్రతినిధి కావడంతో వారు భాదను కక్కలేక మింగలేక ఉన్నట్టుందని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు బాగా పేరుకుపోయిన సందర్భంగా సంబంధిత శాఖలో సబ్సిడీ మందులు, గడ్డి విత్తనాలు, పనిముట్లు లేవు. పేద ప్రజలకు అందించాల్సి న సంక్షేమ పథకాలు కావచ్చు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రావల్‌కోల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై దాడి ... పోలీసులకు ఫిర్యాదు

**మేడ్చల్, జనవరి 7. ప్రభాతవార్త ః** పంచాయతీ కార్యదర్శిపై దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసిన మండల పరిషత్ కార్యాలయ అధికారులు. వివరా ల ప్రకారం మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ తమ విధు లను నిర్వహించి అనంతరం తనకు ఇంచార్జిగా ఉన్న నూతన్‌కల్ గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై దాడికి పాల్పడి తీవ్ర గాయాలకు గురి చేశారు. ఈ దాడిలో అతనికి నుదురుపై తీవ్ర గాయాలు ఏర్పడి అతని ఒంటి నిండా రక్తం చిల్లి గాయా లయ్యాయి. ఈ విషయంలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ సక్రమంగా విధులు నిర్వహిస్తున్న కార్య దర్శిపై దాడికి పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణిస్తూ మేడ్చల్ ఎండీఓ పద్మావతి, ఎంపీవో వినూ త్న, టీఎన్‌జీవోస్ మేడ్చల్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు భాస్కర్‌తో పాటు పలువురు పోలీసుల కు ఫిర్యాదు చేశారు. తమ ఉద్యోగిపై దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిం చాలని అధికారులు, ఉద్యోగ సంఘాలు పోలీసులకు పిర్యాదు చేసి ఘాటుగా స్పందించారు. కాగా తన పై దాడికి పాల్పడిన వారు ఎందుకు దాడి చేశారనేది అంతుచిక్కడం లేదని, తాను ఎవ్వరికి ఎలాంటి అన్యాయం చేయలేదని, దీనిపై పోలీసులు విచారణ జరిపించి న్యాయం చేకూర్చాలని బాదితుడు కార్యదర్శి సతీష్‌కుమార్ కోరాడు

## నిధులు లేని మండల, జిల్లా పరిషత్‌లు ఎందుకు?

-స్థానిక సంస్థలకు నిధుల కొరతపై జడ్పీ సర్వసభ్య సమావేశం గరం..గరం..
-సభలో వాడివేడి
చర్చ..రసాభాస..వాగ్వివాదాలు
-మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించిన జడ్పీటిసి హరివర్ధన్‌రెడ్డి
-అభివృద్ధికి నిధులు ప్రభుత్వం ఇస్తుందన్న మంత్రి మల్లారెడ్డి,జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి
-పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్, సిఇఓ



మేడ్చల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి,కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్ అభిషేక్‌ఆగస్త్య, సిఇఓ దేవసహాయం,తదితరులు



జడ్పీ సర్వసభ్య సమావేశంలో సమస్యలపై మాట్లాడుతున్న జడ్పీటిసి హరివర్ధన్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 7, ప్రభాతవార్త**
నిధులు లేని మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్ ఎందుకని, స్థానిక సంస్థలకు నిధుల కొరత విషయంలో మేడ్చల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా, రసాభాసగ..గరం..గరంగ జరిగింది. శనివారం మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. స్థానిక సంస్థలకు నిధులు గ్రామపంచాయతీలకు నేరుగ కేంద్రం నుంచి వచ్చే నిధులు ఏమి అవుతున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వం మళ్లిస్తుందని, అదే విధంగ మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌కు నిధులు లేక అభివృద్ధి చేయలేని పరిస్థితి దాపురించిందని, వీటికి నిధులు ఇవ్వకుంటే రద్దు చేయండి అంటూ జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్, జడ్పీటిసి సభ్యుడు ఎస్.హరివర్ధన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ మంత్రి మల్లారెడ్డిని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంత్రి మల్లారెడ్డి సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. కొంత సేపు మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలతో జడ్పీటిసి హరివర్ధన్‌రెడ్డి నిధుల కేటాయింపు విషయంలో వాగ్వివాదం చోటుచేసుకుంది. దీనికి మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు స్పందిస్తూ గతంలో ఎన్నడు లేని విధంగ గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు, సిఎం ప్రత్యేక నిధుల నుంచి, ఎమ్మెల్యే కోటా నిధుల నుంచి గ్రామాల సర్పంచులకు, ఎంపిటిసిలకు నిధులు 10లక్షల చొప్పున ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామపంచాయతీలకు ప్రభుత్వం పలు సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు. అభివృద్ధిలో ప్రభుత్వం నుంచి నిధులు అందక నిర్వీర్యం అవుతున్నాయని, మారుమూల గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు నిధుల కొరతతో ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు ప్రభుత్వం నిధులు కేటాయించాలని హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జడ్పీవైస్‌చైర్మన్ వెంకటేశ, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డిలు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు ఏదోరకంగ అందిస్తూనే ఉందని, గ్రామాల్లో సౌకర్యాలు మెరుగుపడ్డాయన్నారు. సిఎం దత్తత గ్రామాలు,ఎంసిపల్లి మండల కేంద్రంలో మండల తహసీల్దార్, ఎంపిడిఒ ఆఫీస్‌ల పక్కా భవనాలను నిర్మించలేదని వెంటనే నిధులు మంజూరు చేసి పక్కా భవనాల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని హరివర్ధన్‌రెడ్డి సూచించారు. మారుమూల గ్రామాలలో నిధుల కొరతతో గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపి,జడ్పీటిసిలు నిధులు అందక అభివృద్ధి చేయలేకపోతున్నట్లు నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం నుంచి అభివృద్ధికి నిధులు అందుతున్నట్లు మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు తెలిపారు. కంటి వెలుగు అమలు విషయంలో ప్రజాప్రతినిధులు తమకు సమాచారం ఇవ్వటం లేదని జడ్పీటిసిలు శైలజ, అనిత,హరివర్ధన్‌రెడ్డిలు డిఎంఅండ్‌హెచ్‌ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ కంటి వెలుగు అమలుకు మనుషులుగా ప్రజలను చైతన్యపర్చటానికి సహకరించాలని కోరటంతో జడ్పీవైస్‌చైర్మన్ వెంకటేశ డిఎంఅండ్‌హెచ్‌ఓ తీరుపై తప్పుబట్టారు. జడ్పీటిసిలను, ప్రజాప్రతినిధులను మనుషుల్లా అంటావా అంటూ నిలదీశారు. ఎజెండా ప్రకారం మాట్లాడాలని సిఇఓ దేవసహాయం ఆయనకు సూచించారు. దీనికి డిఎంఅండ్‌హెచ్‌ఓ తన మాటను తప్పుగా భావిస్తే క్షమాపణ కోరుతున్నట్లు సభలో పేర్కొన్నారు. గ్రామాల్లో గంజాయితో యువత చెడుదారిన పడుతున్నారని, బెల్టుషాపుల వల్ల విచ్చల విడిగా మద్యం లభిస్తూ ప్రజలు, యువత అనారోగ్యాలపాలు అవుతున్నట్లు జడ్పీటిసిలు శైలజ,అనితలు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. వాటిని అరికట్టటానికి చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరిండెంట్లకు పలువురు సభ్యులు సూచించారు. మిషన్‌భగీరథ నీరు కొన్ని గ్రామాలకు అందటం లేదని జడ్పీటిసిలు శైలజ, హరివర్ధన్‌రెడ్డి, ఎంసిపల్లి ఎంపిపి హారికలు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డిలు అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామపంచాయతీలకు బోర్లను వాడటానికి బిల్లుల రికార్డులకు అధికారులు అనుమతి ఇవ్వాలన్నారు. పలు వివిధ శాఖలపై పలు అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చలు జరిగాయి.

**..జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి..మంత్రి**
జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగ నిలిచిందన్నారు. హరితహారం, మంచినీటి సరఫరా, జిల్లాలోని గ్రామపంచాయతీలన్నింటికి ట్రాక్టర్లు, ట్రాలీలు, వాటర్‌ట్యాంకర్‌లు ప్రభుత్వం అందించదన్నారు. రైతుల కోసం పెట్టుబడిగా రైతుబంధును అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతు ఇతర కారణాల వల్ల మృతిచెందితే వారికి రైతుభీమాగ 5లక్షల రూపాయలు అందిస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధికృషి జరుగుతుందన్నారు. గతంలో గ్రామపంచాయతీల కన్నా ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీలకు వందశాతం అభివృద్ధి సాధించాయన్నారు. జిల్లా అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని జిల్లా అన్ని రంగాల్లో ముందుస్థానంలో నిలబడుతున్నట్లు వివరించారు. జిల్లా అభివృద్ధికి సహకారం ఉంటుందని జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి స్పష్టం చేశారు. సభ్యులు అడిగిన పలు వాటికి మంత్రి,చైర్మన్ సమాధానంలు చెప్పారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ జిల్లాలో మరింత అభివృద్ధి సాధించటానికి కృషి చేస్తామన్నారు. జడ్పీ సర్వసభ్య సమావేశంలో కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరాలు, సమాచారాన్ని, సందేహాలను తెలియజేసి నివృత్తి చేశారు. ఈ విషయంలో సర్వసభ్య సమావేశంలో చర్చించిన అంశాలపై జడ్పీ సిఇఓ ప్రత్యేక చొరవ చూపాలని, తన సహకారం ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో తొలిసారిగ వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డిని మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ వెంకటేశ, జడ్పీసిఇఓ దేవసహాయం, జడ్పీటిసిలు శైలజ, ఎం.అనిత లాలయ్య, ఎస్.హరివర్ధన్‌రెడ్డి, ఎంపిపిలు రజిత, వి.హారిక, ఎం.ఇందిర, జడ్పీకోఆప్షన్‌సభ్యులు,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డిలు సన్మానించారు. ఈ సర్వసభ్య సమావేశంలో వారితో పాటు జిల్లా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెలుకవలు పాటిస్తే అధిక దిగుబడి

-మామిడి సాగుతో లాభాలు బాటలు
-ఇతర రాష్ట్రాలకు తెలంగాణ మామిడి ఎగుమతి
-అధికారుల సూచనలు తప్పని సరి



విరబూసిన మామిడిపూత



జిల్లెడు చౌదరిగూడ మండలంలో మామిడి తోట

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 07,(ప్రభాతవార్త):**
రంగారెడ్డి జిల్లాలోని ఆయా మండలంలో గల మామిడి రైతులు మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడులు తీసే అవకాశం ఉంది. ఉద్యానవన శాఖ అధికారులు మామిడి తోటల నిర్వహన వాటికి వాడాల్సిన ఎరువులు, పిచికారి మందులపై అవగాహన కల్పిస్తారు. మామిడి రైతులు కొద్ది పాటి మెలుకవలు పాటిస్తే అధిక దిగుబడులు తీస్తారు. జిల్లాలోని మామిడి రైతులు పండించిన మామిడి పల్లు ఇతర రాష్ట్రాలకు సైతం ఎగుమతి చేస్తున్నారు. రైతులు పండించిన మామిడికి ఇక్కడి ప్రాంతంతో పాటు ఇతర ప్రాంతాలలో మంచి గిరాకి ఉంటుంది. మామిడిలో ఉన్న అనేక రకాల కాయలు, పండ్లను రైతులు ఎగుమతి చేస్తుంటారు. అయితే కొంత మంది రైతులు మామిడిపై అవగాహన లేకపోవడం వల్లన నష్టాలను చవిచూస్తున్నారు. రైతులు ఎప్పటికప్పుడు ఉద్యాన వన శాఖ అధికారులను సంప్రదించి సూచనలు పాటిస్తే అధిక దిగుబడి సాధ్యమవుతుంది.

**మామిడి పూత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**
మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులు పూజ సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు ఈ విదంగ ఉన్నాయి. మామిడి తోటలకు జనవరి మాసంలో కేడ పూత రాకపోతే కొద్ది పాటి నీటి వసతి కలల్పించాలి. లీటరు నీటికి పోటాషియం నైట్రోజన్ 10గ్రాములు, యూరియా 5గ్రాములు పిచికారి చేయాలి. పూత వచ్చిన తరువాత మొగ్గ ధశలో బోరాన్ లోపాన్ని నవరించి పిందెకట్టు పెంచాడానికి బోరాక్స్ సాల్యుబోర్ బోరాన్ 19ను ఒక లీటరు నీటికి 2గ్రాములు కలిపి పిచికారి చేయాలి. మొగ్గ దశలో లీటరు నీటికి 2మి.లీ ఎండోసల్ఫాన్, 1.2 సువాన్, 3గ్రాముల కారోరేల్ కలిపి చెట్టులోపలి అన్ని భాగాల్లో పిచికారి చేయాలి. తామర పురుగు నివారణకు లీటరు నీటికి 2మి.లీ ఎండోసల్ఫాన్, 1మి.లి ఫాస్ఫామిడాన్, 2మి. లీ ఫిప్రోనిల్, ఎసిఫెట్ 1గ్రాము కలిపి పిచికారి చేసుకోవాలి. పూత చుట్టు పురుగు రాకుండ లీటరు నీటికి ఎండోసల్ఫాన్ 2మి.లి, సువాన్ 1.2మి.లీ కలిపి పిచికారి చేయాలి. కాయతోడుచు పురుగు నివారణకు లీటరు నీటికి 10ఇసి సైబర్‌మిత్రిన్, 1మి.లీ క్లోరిపైరిపాస్, 1.2 మి. లీ సువాన్ కలిపి 15రోజులకు వ్యవదిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**మామిడి కాయ ధశలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు**
మామిడి కాయలు అంగులం సైజు నుంచి ముఖ్యంగ నత్రజని, పోటిషియంలాంటి పోషకాలు ఎంతో అవసరం ఉంటాయి. పిందెలు బాదంకాయ సైజులో ఉన్నప్పుడు ఒక్క కిలో యూరియా, ఒక్క కిలో మురేట్ ఆఫ్ పోటాష్ వేసి నీరు పెట్టాలి. సున్నం లోపం ఉన్న తోటలలో కాయల కొన దగ్గర కణజాలం మెత్తబడిపోయి అగ్రబారుతుంది. దీని నివారణకు లీటరు నీటికి 5.6 గ్రాముల హైడ్రోకాల్షియం నైట్రెటు కలిపి కాయలపై పిచికారి చేయాలి. ఇలా చేయడం వల్లన మామిడి కాయలకు ఎలాంటి తెగుల్లు రాకుండ అధిక దిగుబడి తీయవచ్చు.

**సూచనలు తప్పని సరి :**
**ఉషారాణి ఉద్యానవన శాఖ విస్తరణ అధికారి, షాద్‌నగర్**
ఉద్యాన వనశాఖ అధికారుల సూచనలు పాటిస్తే మామిడి రైతులు ఎక్కువ దిగుబడి తీయవచ్చు. మామిడిలో వచ్చే వివిద రకాలైన తెగుల్లకు ఎప్పటికప్పుడు మందులు పిచికారి చేయాలి. అయితే ఏ మందులు ఎప్పుడు వాడాలి, మామిడి చెట్లకు ఎప్పుడు నీరు అందించాలనేది చాల ముఖ్యమైన విషయం. తెగుల్లను ముందుగానే గుర్తించి మందులు పిచికారి చేస్తే మంచి దిగుబడి సాధ్యమవుతుంది.

## తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి..

**-బీజేపీ రాష్ట్ర సహా ప్రభారి అరవింద్ మీనన్**



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర సహా ప్రభారి అరవింద్ మీనన్

**వికారాబాద్, జనవరి 07, ప్రభాతవార్త:**
తెలంగాణలో కుటుంబ పాలనకు చరమ గీతం పాడి, రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టేందుకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర సహ ప్రభారి అరవింద్ మీనన్ అన్నారు. శనివారం పట్టణంలోని గౌలాకార్ ఫంక్షన్ హాల్లో వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో భాగంగా జేపీ నడ్డా వీడియో కాన్ఫరెన్సు ద్వారా బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సహా ప్రభారి అరవింద్ మీనన్ పాల్గొని ప్రసంగించారు. టీఆర్ఎస్ నిరంకుశ పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ.చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలంటే ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు శాయ శక్తులా కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు నాయకులు, బీజేపీ అభిమానులు స్వచ్చంధంగా ముందుకు వచ్చి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని కేసీఆర్ బొమ్మ తగిలించుకుని తామే చేపడుతున్న అబద్దపుకోరు మాటలు మాట్లాడి ప్రజలను టీఆర్ఎస్ వైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి దుశ్చర్యలను బీజేపీ శ్రేణులు తిప్పి కొట్టాలని సూచించారు. నియోజకవర్గ పాలక్ జీవిత రాజశేఖర్, నియోజకవర్గ ప్రభారీ విద్యాసాగర్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, జిల్లా నాయకులు పాండుగౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, భుత్స శ్రీకాంత్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వీడికాన్ఫరెన్సు ను తిలకిస్తున్న ముఖ్యతిథులు, ఇతర నాయకులు

## త్వరలోనే ఆత్మగౌరవ భవనాలను ప్రారంభిస్తాం : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



భవన నిర్మాణం పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి, తదితరులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7, (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా త్వరలోనే యాదవ, కురుమల ఆత్మగౌరవ భవనాలను ప్రారంభించబోతున్నామని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం కోకాపేటలో నిర్మిస్తున్న యాదవ భవనం నిర్మాణం పనులను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, పీఫ్ ఫెడరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్, టీఎస్‌ఈడబ్ల్యుఐడీసీ ఛైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, కూడా ఛైర్మన్ సుందర్ రాజు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేషం, ఎమ్మెల్యేలు నోముల భగత్, జైపాల్‌యాదవ్, బీసీసంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, కలెక్టర్ ఆమోయ్‌కుమార్, ఈసీ అనీల్‌కుమార్, యాదవ సంఘం నాయకులు చింతల రవీందర్‌యాదవ్ తదితరులతో కలిసి భవనం మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ... గొల్ల, కురుమల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 41 కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల కోసం స్థలాలను కేటాయించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. యాదవ, కురుమ భవనాల నిర్మాణం కోసం ఒక్కో దానికి 5 ఎకరాల భూమి, 5 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఒక్క యాదవ, కురుమ భవనాలు మాత్రమే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసుకుంటున్నాయని చెప్పారు. నిర్మాణ పనులు ముగింపు దశకు చేరాయని తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా గొల్ల, కురుమలకు పెద్ద పీట వేసిన ఘన కూడా తెలంగాణ ప్రభుత్వానిదేనని చెప్పారు. 5గురికి ఎమ్మెల్యేలుగా ఒక రాజ్యసభ, కార్పోరేషన్ ఛైర్మన్లుగా, ఇతర ప్రజాప్రతినిధులుగా బీఆర్ఎస్ అవకాశం కల్పించిందని తెలిపారు. అంతేకాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. సామాజికంగా యాదవ, కురుమల అత్యధిక జనాభా కలిగి ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని విమర్శించారు. యాదవ, కురుమల అభి వృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తున్న ముఖ్యమంత్రికి మంత్రి శ్రీనివాస్ యాదవ్ యాదవ, కురుమల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్

-జిల్లాలో కంటి వెలుగుకు సంబంధించి పూర్తి సమాచారాన్ని అందించాలి

-ఈ నెల 18వ తేదీ నుంచి కంటి వెలుగు కార్యక్రమం షురూ..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 7, ప్రభాతవార్త**

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18వ తేదీ నుంచి జిల్లాలో ప్రారంభం అవుతుందని, అధికారులు బాధ్యతాయుతంగ తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ కోరారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది,మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలందరికి ఉపయోగపడేలా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లాలో అధికారులందరు సమన్వయంతో భాద్యతాయుతంగ విధులు నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. రెండవ విడత కంటి వెలుగు ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్లు క్యాంపులు నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని, రాత్రి సమయంలో బసచేసేందుకు కూడ ఏర్పాట్లు చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ఎక్కడ, ఎపుడు నిర్వహించేది ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని, ఈ విషయంలో ప్రజాప్రతినిధులు సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. కంటి వెలుగు పరీక్షలు చేయించుకునే వారి జాబితాను రూపొందించి ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాల్టీల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. కంటి వెలుగు అమలుకు ప్రసారాల మాద్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిఆర్‌డిఓ పద్మజారాణి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓలు డాక్టర్ ఆనంద్, డాక్టర్ నారాయణరావు, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రఘునాధస్వామి, డాక్టర్ సరస్వతి, జిల్లా మాస్ మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి, మంజుల, మున్సిపల్ కమిషనర్లు, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కంటి వెలుగు రెండవ విడత సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరీశ్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, జిల్లా అధికారులు, కమిషనర్లు తదితరులు

## కమ్ముకున్న పొగమంచు



జిల్లెడు చౌదరిగూడ మండలంలో కురుస్తున్న పొడమంచు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 07,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలో శనివారం ఉదయం నుంచి పొగమంచు కమ్ముకుంది. ఉదయం 10గంటల వరకు గ్రామాల్లో మంచుపొగ కమ్ముకుపోవడం వల్లన రోడ్లపై ఎదురుగ వచ్చే వాహనాలు కనిపించక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పొలాలకు వెల్లాల్సిన రైతులు పొగమంచు కమ్ముకుపోవడం వల్లన కొంత ఇబ్బంది పడ్డారు. దీంతో పాటు చలి తీవ్రత ఎక్కువ కావడం వల్లన చలిమంటలు వేసుకున్నారు. రోజు రోజుకు చలి తీవ్రత పెరగడం వల్లన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన పేదలకు ఆర్థిక సాయం అందుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడకు చెందిన ఎండి సావేరాబేగంకు రూ.15,000లు, ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడకు చెందిన కట్ట సంజీవరెడ్డికి రూ.60,000లు, కొండాపూర్‌కు చెందిన పి.సుశీలకు రూ.29,000లు చొప్పున సిఎం ఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, నాయకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, మర్రి నర్సింహ్మారెడ్డి, బొక్క కృష్ణారెడ్డి, మహ్మద్ కైకుబాషా తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల్లో పండ్ల మొక్కలు పెంచండి



నర్సరీలను పరిశీలిస్తున్న సర్పంచ్ రాజిరెడ్డి

**దోమ.జనవరి 7 ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాదిహామి పథకంలో పెంచుతున్న నర్సరీలలో పండ్ల మెక్కలను పెంచాలని దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి అన్నారు.శనివారం నాడు దోమ మండల కేంద్రంలో ఉపాదిహామి పథకంలో పెంచుతున్న నర్సరీలను పరిశీలించారు.ఈ సందర్భముగ మాట్లాడుతూ హరితహారంలో చేపట్టుతున్న నర్సరీలల్లో మెక్కల పెంపకం పూర్తి జరిపి జూన్‌నెల నాటికి రైతులు,మెక్కలు తీసుకునేందుకు సిద్దంగా ఉంచాలని సూచించారు.ప్రజలకు అవసరం అయ్యే మెక్కలపెంపకంకు ప్రాదాన్యత ఇస్తూ,మెక్కలు నాటే దశకు రాగానే తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,ఉపాదిహామి పీల్డ్‌అసిస్టెంట్లు రాములు,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్న నాయకులు

**కొడంగల్,జనవరి 7ప్రభాతవార్త**

కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ కార్యకర్త సంజనోళ్ళ అనంతప్ప మృతిచెందడంతో ఆయన అంత్యక్రియలకు కాంగ్రేస్ మండల పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు.కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనందర్‌రెడ్డి,మైనార్టీ నాయకులు ఆసీఫ్‌ఖాన్ తదితరులు శనివారం గ్రామానికి మృతిచెందిన కార్యకర్త కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మృతిచెందిన అనంతప్ప పార్టీ అభివృద్ధికి తోడ్పాటునందించారని ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు.టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,కాంగ్రేస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిల ఆదేశాల మేరకు ఆర్థిక సమయం అందించడం జరిగిందన్నారు.అనంతప్ప కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు టీ.సాయిలు,చెన్నారెడ్డి, బిక్షపతి, సంజీవ్,ప్రకాష్,బి.వెంకటప్ప,శామప్ప.నర్సింహ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ప్రతిభను చాటాలి : ఎంఇఓ

**ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త:**

విద్యార్థులు చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని ఇంచార్జ్ ఎంఇఓ శశిధర్ అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయిలో ఆంగ్లకథల పోటీ నిర్వహించారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టి) ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పెల్‌విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు జరిపారు. ఈకార్యక్రమానికి సమన్వయకర్తగా బి.అన్నమ్మ, పరిశీలకులుగా మేరిసుహాసినిలు వ్యవహరించారు. మండలంలోని 9 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొ నగా పోటీల్లో గెలుపొందిన వారికి ఎంఇఓ శశిధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పాపిరెడ్డిలు బహుమతులతో పాటు నిఘంటువులను ప్రధానం చేశారు.



ఘట్‌కేసర్ జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఓ శశిధర్, జీహెచ్‌ఎం పాపిరెడ్డి

## ఎబివిపి ఎల్‌బినగర్ విభాగ్ కన్వీనర్‌గా శ్యామ్‌కిరణ్

-విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం

**ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్‌బి నగర్ విభాగ్ కన్వీనర్‌గా అంకం శ్యామ్‌కిరణ్ నియమితులయ్యారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన శ్యామ్ కిరణ్ ఎబివిపి రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థుల సమస్యలపై చురకుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎబివిపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన భాగ్యనగర్ బైఠక్‌లో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానా రెడ్డి శ్యామ్‌కిరణ్‌కు ఎల్‌బినగర్ విభాగ్ బాధ్యతలను అప్పగించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎల్‌బినగర్ విభాగ్ (ఉప్పల్‌జిల్లా, ఎల్‌బినగర్ జిల్లా, దిల్‌సుఖ్‌నగర్ జిల్లా) కన్వీనర్‌గా నియమిం చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవ సరమైన మౌళిక సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. ఫీజుల పేరిట విద్యార్థులను పీడిస్తూ దోచుకుంటున్న కళాశా లల యాజమాన్యాలపై రానున్న రోజుల్లో ఎబివిపి పోరాటం చేస్తుందని శ్యామ్‌కిరణ్ పేర్కొన్నారు.

## మన ఊరు మన బడితో మారనున్న ప్రభుత్వ పాఠశాలలు రూపు రేఖలు

**కోహెడ, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దశల వారిగా అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం ప్రవేశపెట్టిందని సర్పంచ్ పెర్యాల నవ్య, పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావులు అన్నారు. కోహెడ మండల కేంద్రంలో శనివారం వారు మన ఊరు మన బడి పథకం కింద మూడు పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్,కిచెన్ షెడ్లు, టాయి లెట్స్ బ్లాక్‌లను ఈ జీఎస్ నిధుల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.51, 60,000, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ. 39,90,000,ఎన్టీఆర్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమికలకు రూ. 30,40,000 పనులను ప్రారంభించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు విద్య రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. దశల వారిగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేస్తుం దన్నారు. మన ఊరు మన బడి పథకం కింద పాఠశాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఎస్ ఎంసి చైర్మన్లు, వార్డు సభ్యులు, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, నాయకులు దొమ్మాట జగన్‌రెడ్డి, యాదా అశోక్, తిప్పారపు నాగరాజు, గడ్డం రాజవ్వ, పొన్నాల కవిత, వెల్పుల వెంకటస్వామి, ముంజ సంపత్, బబ్బురు శ్రీనివాస్, సుధాకర్, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, కిషన్,సంజీవ్, వెంకటస్వామి, సిద్దార్థ, మల్లేష్, రంగనాయకసాగర్, భాస్కర్, కిష్టరెడ్డి, రఫిక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**చిన్నకోడూరు, జనవరి 7, ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ సురగోని చంద్రకళ రవిగౌడ్ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్‌లో రూ.70 లక్షలతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాసర్ల దుర్గారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ లింగం, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ బిక్షపతి, పిఆర్ డీఈ వేణుగోపాల్, సూపర్‌వైజర్ బ్రహ్మం, నాయకులు వెంకటరెడ్డి, కార్యదర్శి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పన

జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ

**చిన్నకోడూరు, జనవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో శనివారం విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహిం చుకొని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులు వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, సదా నందంగౌడ్, కాముని ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, విజయలక్ష్మీ, సంతోషి విక్రమాదిత్య, చంద్రకళరవిగౌడ్, దుర్గారెడ్డి, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పరిధిలోని చంద్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమె తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల కిట్లను శనివారం 42వ వార్డులో బీపీ, షుగర్ దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే తపనతో నిరంతరం శ్రమిస్తు న్నారని తెలిపారు. బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులను పంపిణీ చేస్తుందన్నారు. మూడు పూటల మందులు వేసుకోవడానికి పౌచ్‌లు ఉన్నటు వంటి బ్యాగులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మం దులను సద్వినియోగం చేసుకొని ప్రజలు ఆరోగ్యంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం లక్ష్మీ, అశ కార్యకర్త అనురాధ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## క్లాట్ పరీక్ష ఫలితాల్లో 70మంది అర్హత

నాగారం జనవరి7,ప్రభాతవార్త : అతిపెద్ద లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ అన్‌అకాడెమీ ఇటీవల ప్రకటించిన క్లాట్ పరీక్ష ఫలితాల్లో 70మంది లెర్నర్లు అర్హత సాధించినట్లు వెల్లడించింది.హైదరాబాద్‌కు చెందిన సాత్విక్ కులపాక,అనాకాడెమీ లెర్నర్, క్లాట్ 2022లో ఆల్ ఇండియా ర్యాంకు 113 సాధించారు.సాత్విక్ ఎప్పుడూ లాయర్ కావాలని కలలు కనేవాడు.తన కలను నేరవేర్చుకునేందుకు అతను క్లట్‌లో చక్కని ర్యాంకు పొందేందుకు అన్‌అకాడమిలో చేరి తన కలను నిజం చేసుకున్నట్లు వెల్లడించింది.

## మన ఊరు- మన బడి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

డిఈవో రమేష్ కుమార్

**రామాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త:** రామాయంపేట బాలికల ప్రాథమిక పాఠశాల డిఈఓ రమేష్ కుమార్ శనివారం ఆకస్మికంగా పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందని, అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 313 స్కూల్ లను మోడల్ స్కూల్ లాగా తీర్చిదిద్దడం జరుగుతుందని, వీలైనంత తొందరగా ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభు త్వం ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన మెరుగు కోసం బోధన ఉపకా రణాల తయారీ, వాటిని ఆధారం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి మండల లెవల్లో, జిల్లా లెవల్లో మేళాలు నిర్వహించడం జరగిందని డిఈవో రమేష్ కుమార్ పదోతరగతిలో మంచి ఫలితాలు సాధించడం కోసం ఉద యం, సాయంత్రం వేళలో ప్రత్యేక తరగ తులను నిర్వహించి విద్యార్థులకు చదివించడం జరుగుతుందని, సాయంకా లం వేళలో పదవ తరగతి విద్యా ర్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని డిఈవో రమేష్ కుమార్ పేర్కొన్నారు.

## తండాలలో తనిఖీలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులు

**రామాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని పలు తాండాలలో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ రా మ్‌రెడ్డి, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంటన సిఐ రజిత, రామయంపేట్ ఎస్‌హెచ్ఓ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. సంక్రాంతి పండుగ నేపథ్యం లో తండాలలో గుడుంబా తయారీ, గంజాయి లాంటి మత్తు పదార్థాలు లభించలేదని ఆయన తెలిపారు. గుడుంబా తయారీ గంజాయి లాంటి మత్తు పదార్థాలు నిల్వ ఉంచుకోవద్దని, ఉంటే కఠిన మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టామని ఆయన తెలిపారు. తండాలలో గుడుంబా తయారీ మానేసిన ప్పటికీ మళ్లీ అటువైపు వెళ్లకుండా గిరిజనులకు అవగాహన కల్పిస్తునా నమని సిఐ రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సద్దార్థ తోపాటు ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ విశ్వనాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఇంగ్లీష్ పోటీల నిర్వహణ

**మర్కుక్, జనవరి 7 (ప్రభాతవార్త):**

మండలకేంద్రం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎల్టా ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీష్ పోటీలు నిర్వహించగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో స్టోరీ టెల్లింగ్ కాంపిటేషన్‌లో మొదటి బహుమతి ఎం.భానుప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్, ద్వితీయ బహుమతి బి.అఖిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్, స్పెల్ విజట్ పోటీలో మొదటి బహుమతి బి.నాగచైతన్యరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాము లపర్తి, ద్వితీయ బహుమతి ఎం.నేహా కెజిబివి మర్కుక్‌లు విజేతలుగా గెలుపొందారు. వీరికి ప్రశంసాపత్రంతో పాటు మెమొంటో, డిక్షనరీ, గ్రామర్ పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాస్‌రావు, బహుమతుల దాత గజ్వేల్ జ్ఞాన సరస్వతి జూనియర్ కళాశాల యాజమాన్యం, పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు కృష్ణమూర్తి, మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి, నోడల్ అధికారి సుగుణాకర్, కో-కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయులు రమణారావు, షరీఫ్, సుభాష్, చందర్, రామకృష్ణారెడ్డి, నాగదేవత, నార హరిప్ర సాద్, పద్మారెడ్డి, నాగేశ్వర్‌రావు, విద్యాధర్‌రెడ్డి, వందన, లావ ణ్య, బ్రమరాంభ,సిద్ధయ్య, వెంకటేశ్వర్లు, సిఆర్‌పి నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలు బడిలో ఉండాలి

**మర్కుక్, జనవరి 7 (ప్రభాతవార్త):**

జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని మర్కుక్‌లో శనివారం 6 నుండి 14 సంవత్సరాల పిల్లలు బడిలోనే ఉండా లని ఇంటింటికి సర్వే నిర్వహించారు. ప్రభుత్వ బడిలో విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందిస్తున్నట్లు మర్కుక్ పాఠశాల సిఆర్‌పి లచ్చిరామ్ నాయక్ అన్నారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యం 19 సంవత్సరాలలోపు పిల్లలు విద్యాసంస్థల్లోనే ఉండాలని తెలిపారు. గ్రామాల్లో బడీడు పిల్లలు బడి బయట ఉంటే బడిలో చేర్పించాలని ఇంటింటికి తిరుగుతూ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## క్రీడా మైదానాలు త్వరితగతిన పూర్తి చేయండి

డిప్యూటి సీఈవో అధికారులకు ఆదేశాలు

**అల్లాదుర్గం, జనవరి 7, ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడారులు క్రీడా మైదానాన్ని మంజూరు చేసిందని వెంటనే అన్ని గ్రామాలలో క్రీడా మైదానా లు వారం లోపు పూర్తి చేయాలని డిప్యూటీ సీఈఓ సుభాషిని సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం అల్లాదుర్గం మండల పరిషత్ కార్యా లయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బృహత్ పల్లె ప్రకృతి వనాలు త్వరగా పూర్తి చేయాలి అలాగే అన్ని గ్రామాలలో క్రీడామైదానాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గ్రామంలో నర్సరీలను ఎంపీడీవో పర్యవేక్షణ చేయాలని ఆమె సూచించారు. అనంతరం కాయిదంపల్ల గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని అలాగే ఆపోజీపల్లిలో నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఏపీఓ నవాజ్, సూపరింటెండ్ శంకర్, ఎంపీఓ ఎస్‌కె సయ్యద్, జూనియర్ అసిస్టెంట్ సజ్జాద్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :** ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కనకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్ధన్‌లు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయంలోని ఏఓ రెహమాన్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని నిబంధనలు పెట్టి తీవ్ర నిరసకు గురి చేసిందన్నారు. నాలుగు ఈవెంట్స్‌లో రన్నింగ్‌తో పాటు రెండింట్లో అర్హత సాధించిన అభ్యర్థులను మెయిన్స్ పరీక్ష రాయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. ఎస్ఐ, కానిస్టే బుల్ అభ్యర్థుల పట్ల ప్రభుత్వం రిక్రూట్మెంట్ బోర్డు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయకుంటే త్వరలోనే అభ్యర్థులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో అయా సంఘాల నాయకులు సంగెం మధు, మిట్టపల్లి సుధాకర్, బాణోత్ నవీన్ పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే



**పరిగి జనవరి7,ప్రభాతవార్త :**

పరిగి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పరిగి ఎమ్మెల్యే శనివారం తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు.రాబోయే ఎలక్షన్లలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని భగవంతుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో కలిసి వెంకన్నను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,కళ్ల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ వారాల రవీంద్ర ,కిరణ్,సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా,పాల్గొన్నారు.

## 18న కంటి వెలుగు ప్రారంభంపై సమీక్ష



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల నాయకులతో మాట్లాడుతున్న కమీషనర్ వేమనరెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త:**

ఈనెల 18న రాష్ట్రప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనుండటంతో సర్వే నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం కంటివెలుగుపై స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. పట్టణంలో కంటి చూపు లోపించి నేత్ర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు సర్వే చేయాలని రోగుల గుర్తింపుతో 18 నుంచి కళ్ల జోళ్లను అందజేయాల్సి ఉంటుందన్నారు. అంతకుమందు కమీషనర్, చైర్‌పర్సన్ పావనియాదవ్‌తో కంటివెలుగు ఏర్పాట్లపై చర్చించారు. విద్యుత్ సమస్యలు, స్వచ్ఛసర్వేక్షన్ 2022కి కేటాయించిన రూ.2 కోట్ల అవార్డు నిధుల వినియోగంపై చర్చించారు. మున్సిపల్ అర్హులైన కంటి రోగులకు అందరికి కళ్ల అద్దాలు అందించాలని ఆమె సూచించారు.

## పంచాయతీ కార్యదర్శిపై దాడి హేయమైన చర్య

-టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్

-హింసాత్మకదాడికి పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 7, ప్రభాతవార్త**

రావల్‌కోల్ గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్‌పైన గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చటం హేయమైన చర్య అని,దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు, హింసాత్మక దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు, ఉద్యోగుల జెఎసి చైర్మన్ బి.రవిప్రకాశ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్‌పై గుర్తు తెలియని వ్యక్తులు విధి నిర్వాహణలో ఉండగ దాడి చేసి తీవ్రంగ గాయపర్చటం దారుణమని, ఎంతటి వారైనా దుండగులను గుర్తించి తగు చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ హరీశ్ దృష్టికి తీసుకవెళ్లామని, దుండగులను గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకోవటానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కలిసి కోరటం జరిగిందని బి.రవిప్రకాశ్ తెలిపారు. దీనిలో టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం కార్యవర్గసభ్యులు పాలుబాయి ఈశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు హరి, కలెక్టరేట్ యూనిట్ ప్రసిడెంట్ జేమ్స్‌దాస్, ఘట్‌కేసర్ యూనిట్ ప్రసిడెంట్ ఈఎస్ఎస్ గిరికాంత్, మెడికల్ అండ్‌హెల్త్ ఫోరం అధ్యక్షులు సత్యం, నాల్గవ తరగతి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు జెర్మియాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



మేడ్చల్ జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గసమావేశం జరిగిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 7, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో బిఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినట్లు మేడ్చల్ జిల్లా బిఎంఎస్ కార్యదర్శి ధనుంజయ్‌గౌడ్ తెలిపారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ఎఎస్‌రావు నగర్‌లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో రాష్ట్ర బిఎంఎస్ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ ఉన్న కార్మికుల సమస్యలపై చర్చించటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బిఎంఎస్ ఉపాధ్యక్షులు మల్లేశం, సౌత్‌సెంట్రల్ ఇన్‌చార్జి దొరైరాజు, రాష్ట్ర బిఎంఎస్ అధ్యక్షులు రవీంద్రరాజు, వర్మ, ప్రధాన కార్యదర్శి టి.రాంరెడ్డి, కార్యదర్శి రాంమోహన్‌జీ, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జి.ధనుంజయ్‌గౌడ్, వివిధ జిల్లా కార్యదర్శిలు,అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్‌లో అక్షర, సంఖ్యా బోధనను మెరుగుపరచాలి

**ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే అక్షర, సంఖ్యా బోధనను సక్రమంగా అమలు చేయాలని రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా మండలి (ఎస్‌సిఈఆర్‌టి) సంచాలకులు రాధారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో శనివారంలో ఎంఇఓ శశిధర్, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధికారుల బృందం పాఠశాలను సందర్శించింది. ఎస్‌సిఈఆర్‌టి డైరక్టర్ రాధా, రాష్ట్ర విద్యా సాంకేతిక సంస్థ (ఎస్ఐఈటి) సంచాలకులు రవికాంత్‌లు టిఎల్ఎం, టిఎల్‌పి, మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంపొందించాలన్నారు. విద్యాభోధనలో విద్యార్థులకు అవసరమైన నైపుణ్యతను చేర్పించాలని, మెరుగైన భోధనతో ఉత్తమ ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఎంఎన్ఓలు కె.పాపిరెడ్డి, సరస్వతీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్, రాణి, సాంభమూర్తి తదితరులు పాల్గొన్నారు.



చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌సిఈఆర్‌టి డైరక్టర్ రాధారెడ్డి, ఎస్ఐఈటి డైరక్టర్ రవికాంత్

## అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంతత

**-తాటిగడ్డ తాండ సన్నిధానం గురుస్వాములు**

**నందిగామ జనవరి7,ప్రభాతవార్త :**
అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంతతతో పాటు దైవ చింతన లభిస్తుందని నందిగామ మండలం తాటిగడ్డ తండా సన్నిధానం గురుస్వాములు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,ఎన్.రాజశేఖర్ గౌడ్,జెట్టావత్ వినోద్ నాయక్‌లు స్పష్టం చేశారు.శనివారం నందిగామ అయ్యప్ప దేవాలయం నుండి గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీసన్ నాయర్ గురుస్వామి,బి.లక్ష్మయ్య యాదవ్,హరిజీవన్ గురుస్వామి,తదితరులు ఇరుముడి ధరించి దైవ దర్శనం కోసం శబరిమల బయలుదేరి వెళ్లినట్లు చెప్పారు.మాలధారణం మొద లు 41 రోజులు సత్యనిష్టతో కఠిన దీక్ష చేసిన అయ్యప్పలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతతో దైవచింతన కల్గి ఉంటారని చెప్పారు.

## టిఎస్‌యుటిఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి




**తలకొండపల్లి జనవరి7,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టిఎస్‌యుటిఎఫ్ ) 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టిఎస్‌యుటిఎఫ్ సభ్యులు పిలుపునిచ్చారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ స్కూల్లో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి భగవంత్ రాజు హాజరై మాట్లాడుతూ...మహాసభల్లో విద్యారంగం స్థితిగతులను,ఉపాధ్యాయ సమస్యలపైన చర్చించి డాక్యుమెంటేషన్ ప్రిపేర్ చేయడం జరిగుతుందని పేర్కొన్నారు.ఈ మహాసభలకు ముఖ్యఅతిథులుగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,జిల్లాలోని శ్యాసన సభ్యులు,శాసనమండలి సభ్యులు,అధికారులు,రాష్ట్ర బాధ్యులు,జిల్లా బాధ్యతలు పాల్గొనున్నారని తెలిపారు.కావును మహాసభలను విజయంతం చేయాలని ఈ మహాసభల్లో విద్యాభిమానులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి కామాల్ల సురేష్,సీనియర్ నాయకులు శ్రీనివాసులు,రవి,విజయశ్రీ,మాధవి, మూర్తి,మహేష్,కబీర్, పాల్గొన్నారు.

## పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


తిర్మలాపూర్‌లో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి

**షాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :**
పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు ప్రజలకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఉచిత వైద్య శిబిరాలు పేదలకు దేవుడిచ్చిన వరం అన్నారు. పేదలకు కార్పోరేటర్ స్థాయిలో వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామంలో నిర్వహించే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు వెంకట్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాంచెంద్రరెడ్డి, రాంచెంద్రయ్య తదితరులు ఉన్నారు.

## కరాటే పోటీల్లో ఉతీర్ణులైన గురుకుల విద్యార్థినిలు



**మొయినాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :**
మాస్టర్ జపాన్ చోటోఖాన్ కరాటే పోటీల్లో తెలంగాణ సాంఘీక సంక్షేమ చేవెళ్ల గురుకుల స్వేచ్ఛా బాలికల పాఠశాల విద్యార్దులు ఉతీర్ణత చెందారు, శనివారం మాస్టర్ చోటోఖాన్ కరాటే డూ. ఆసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో చేవెళ్ల బాలికల స్వేచ్ఛా పాఠశాల విద్యార్దినిలకు కరాటే బెల్టు టెస్టులు నిర్వహించారు, ఇందులో సుమారు 40 మంది విద్యార్దులు పాల్గొని ఉతీర్ణులైనారు, ఈ కార్యాక్రమంలో ఉతీర్ణులైన విద్యార్దులకు పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సినియర్ వైస్ ప్రిన్సిపాల్ కల్పన, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ అమరావతి, విద్యార్దులకు బెల్ట్ మరియు సర్టిఫికెట్‌లను అందజేశారు, ఈ కార్యానరకమానికి ఛీప్ ఎగ్జామినర్ కాజాపాషా మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ నరకీడా విభాగంలో పాల్గోనడానికి ఉపయోగపడుతుందన్నారు, పి.ఈ.టి టిచర్ సవిత మాట్లాడుతూ విద్యాసంస్థల్లో బాలికలకు కరాటే నేర్చుకుంటే వారిలో, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం, పెంపోంది తమకు తాము రక్షణ కల్పించుకుంటారని తెలిపారు, స్వతాహాగా ముందుకు వచ్చి పాఠశాల విద్యార్థులకు కరాటే నేర్పిస్తున్నందుకు రాము మాస్టర్‌కు ప్రిన్సిపాల్ రమాదేవి కి ప్రత్యేకంగా కృతజ్ఞాతలు తెలిపారు, కరాటేలో ఉతీర్ణులైన విద్యార్థులను మరియు కరాటే మాస్టర్‌ను ఎచ్ఆర్.ఆర్ వైస్ట్ రీజినల్ కోఆర్డినేటర్ డా. శారదా వెంకటేష్ అభినందనలు తెలియజేశారు,

## అక్షరాలే ఆయుధాలు... పాఠాలే ప్రాణాలు

**- విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక తరగతులు**

**షాద్‌నగర్, జనవరి 7, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ బిఎడ్ కళాశాల అధ్యాపకులు రాధాకృష్ణరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్షల సమయంలో భయాన్ని దరి చేరనియకుండా సమయ పాలన పాటిస్తూ ఇష్టాపడి చదివితే పరీక్షల్లో బాగా రాయగలుగుతారని వారు పేర్కొన్నారు. చదువుతో పాటు సంస్కారంలో రాణించాలంటే వ్యక్తిత్వం ఎంతో అవసరం అని, వినయ విధేయతులు అలవార్చుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. లక్ష్యసాధన, ఏకగ్రాత అత్యంత అవసరమని అన్నారు ప్రతి వ్యక్తి మనుగడ కొనసాగాలంటే కసి, కృసి ఉండాలన్నారు. తల్లిదండ్రుల వద్ద, గురువుల వద్ద పెద్దలపట్ల వినయ విదేయతతో మెలగాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ కుర్షా, శ్రీకాంత్, సబిత, తదితర బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

# ఆ ముగ్గురిపై చర్యలు తీసుకోవాలి

**-లేదంటే తరగతి గదులకు వెళ్ళేది లేదు -రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టిన విద్యార్థులు**
**-బాద్యులపై రెండు రోజులలో చర్యలు తీసుకుంటాం -మాడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఉషారాణి**


ధర్నా చేస్తున్న విద్యార్థులు


మాట్లాడుతున్న ఏడి ఉషారాణి

**పెద్దేముల్, జనవరి 7, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం గొట్లపల్లి మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను, ఆ ఇద్దరు టీచర్లపై చర్యలు తీసుకోవాలని, లేనిచో తాము తరగతి గదులకు వెళ్ళేది లేదని విద్యార్థులు తేల్చిచెప్పారు. ఈ మేరకు శనివారం గొట్లపల్లి మాడల్ స్కూల్ ముందు రొడ్డుపై విద్యార్థులు చేపట్టిన ధర్నాకు పిడిఎస్‌యు నాయకులు దీపక్‌రెడ్డి తదితరులు మద్దతు తెలిపారు. ఈవిషయము తెలుసుకున్న జడ్పిటిసి ధారాసింగ్, తాండూరు రూరల్ సిఐ రాంబాబు, ఎస్ఐ రవూఫ్, సీనియర్ నాయకులు టి.రమేష్, లొంక నర్సిములు,శేఖర్ తదితరులు ధర్నా స్థలికి చేరుకొని విద్యార్థులను సముదాయించి తరగతి గదులలోకి పంపించారు. గత నాలుగైదు రోజులుగా ప్రిన్సిపాల్ తమను పట్టించుకోవడంలేదని ఆవుట్ సోర్స్ సిబ్బంది ఆరోపణలు చేయడం,మధ్యాహ్న భోజనం సక్రమంగా ఉండటం లేదని,10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంలేదని, టీచర్ల గ్రూపు తగదాలు తదితర విషయాలు విద్యార్థుల భవిషత్తును దెబ్బతీసేలా ఉన్నాయని, విద్యార్థులకు అండగా పిడిఎస్‌యు,తదితర సంఘాల నాయకులు అండగా నిలిచారు. భాధ్యులపై చర్యలు తీసుకొని విద్యార్థుల భవిషత్తును తీర్చిదిద్దేలా కృషిచేయాలని ఆయా సంఘాల నాయకులు ధర్నా చేపట్టిన విషయము తెలిసిందే. ఇట్టి విషయాన్ని మండల విద్యాదాకారి వెంకటయ్య గౌడ్ పాఠశాలలో విచారణ చేపట్టి, నివేదికను ఉన్నథాధికారులకు పిర్యా దు చేశారు. ఈ క్రమంలో మాడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి మాడల్‌స్కూల్‌ను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న సంఘటనలపై విద్యార్థులతో, టీచర్లతో వేర్వేరుగా విచారణ చేపట్టారు. విచారణ అనంతరం ఏడి ఉషారాణి మాట్లాడుతూ బాధ్యులపై రెండు, మూడు రోజులలో చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. విద్యార్థులకు మంచి విద్యా భోధనలు అందించవలసిన భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని అన్నారు. పాఠశాలను సక్రమంగా కొనసాగించే విధంగా చర్యలు చేపడుతామని, పరీక్షలు ప్రశాంతంగా వ్రాసే విధంగా చూసే భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాదికారి రేణుక దేవి, యాలాల్, బషీరాబాద్ ఎస్ఐలు అరవింద్, విద్యాచరణ్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ విఫలం

**-జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రం రెడ్డి**
**-అవుశాపూర్‌లో బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ బూత్ కమిటీ సమ్మేళన సదస్సు**


అవుశాపూర్‌లోని పీపీఆర్ కన్వెన్షన్ హాలులో బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ బూత్ కమిటీల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని జిల్లా బీజేపీ అధ్యక్షుడు పి. విక్రం రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని పీపీఆర్ కన్వెన్షన్ హాలులో శనివారం మేడ్చల్ నియోజకవర్గ బూత్ కమిటీల సమ్మేళనం నియోజకవర్గ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రం రెడ్డి మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఆదేశానుసారం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, ఎంపీ. బండి సంజయ్ సూచనతో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో బూత్ కమిటీ సమ్మేళన సమావేశాలు జరుగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఇటు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, అటు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నేరవేర లేదని అన్నారు. సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న మూడు గ్రామాల్లో భూ సర్వే జరగలేదని, డబుల్ బెడ్రూం ఊసే లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలకే దిక్కులేకుండా పోయిందని అన్నారు. మంత్రి జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని ఆస్పత్రి కట్టుకున్నాడని ఆరోపించారు. మంత్రి ప్రతి మాటకు నెంబర్‌వన్‌గా మేడ్చల్ నియోజకవర్గమని గొప్పలు చేప్పుకుంటాడని శామీర్‌పేట్ పెద్ద చెరువును ఎందుకు ఆధునీకరణ చేయలేకపోయామని ప్రశ్నించారు. అదే మాదిరిగా నియోజకవర్గంలోని పలు చెరువులు మినీ ట్యాంక్‌బండ్ చేస్తామని ప్రగల్బాలు పలికిన బీఆర్ఎస్ నాయకులు ఏదులాబాద్ వంటి చెరువులను అభివృద్ధి చేయకుండా అర్థాంతరంగా వదిలేశారని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్ల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా మారిన పట్టించుకునే వారు లేరని అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదని దీంతో పేద వర్గాల ప్రజలు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా అవినీతి పాలన సాగిస్తుందని అన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలనను అంతమొందించేందుకు బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటు ఇంఛార్జీ నరేందర్‌రావు, ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు కరుణాకర్, ఎంపీటీసీ కె. శోభారాణి, ఘట్‌కేసర్ మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, పార్టీ రాష్ట్ర నాయకులు నానావత్ బిక్కునాయక్, కాలేరు రామోజీ, కె. లక్ష్మారెడ్డి, కొమ్మిడి మహీపాల్ రెడ్డి, గుండ్ల ఆంజనేయులు, అచ్చిని నర్సింహ, ఏనుగు మశ్చేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షకార్యదర్శులు, మున్సిపల్, కార్పోరేషన్ల అధ్యక్ష కార్యదర్శులతో పాటు బూత్ ఇంచార్జీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడమే బిజెపి లక్ష్యం

**- బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ పాలక్ జిట్టా బాలకృష్ణరెడ్డి**
**- షాద్‌నగర్‌లో పోలింగ్ బూత్ కమిటీ సమ్మెళనం కార్యక్రమం**


సమ్మెళన సమావేశానికి హాజరైన బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, జనవరి 7, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గం పాలక్ జిట్టా బాలకృష్ణరెడ్డి అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణ శివారులోని బైపాస్ వద్ద ఉన్న కుంట్ల రాంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సమ్మెళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు మొదటగా వందేమాతరం గీతాలపాన చేసి భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి వందేమాతరం జేజేలు పలికారు. ఈ సమాయంలో బీజేపీ నాయకుల్లో నూతనోత్సహం పెరిగి మరింత హుషారుతో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి నాయకులతో ఏర్పాటు చేసిన వీడియో వీక్షణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పలు అంశాలు మాట్లాడి కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. అనంతరం షాద్‌నగర్ నియోజకవర్గ పాలక్ జిట్టా బాలకృష్ణరెడ్డి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపి డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు చేయడం తధ్యమని, అందుకు ప్రతి బీజేపీ కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని ఆయన అన్నారు. మరో ఆరు మాసాల్లో తెలంగాణలో ఎలక్షన్లు రాబోతున్నాయని, బూత్‌స్థాయి నుంచి ప్రతి నాయకుడు బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రతి గడపకు తెలియజేయాలని ఆయన సూచించారు. తెలంగాణరాష్ట్రంలో పేదల రాజ్యం రావలన్నదే బీజేపీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మిథున్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభారీ శివరాజ్, భూపాలచారి, కక్కునూరి వెంకటేష్ గుప్త, డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్, చెంది మహేందర్‌రెడ్డి, పాతపల్లి కృష్ణారెడ్డి, కందూరి మనోహర్‌రెడ్డి, అమడపురం నర్సింహ, పి.వెంకటేశ్వర్‌రెడ్డి, మాణిక్యం, వంశీకృష్ణ, మాణిక్యం, వెంకనోళ్ల వెంకటేష్, ఋుషికేష్, దోడల వెంకటేష్‌యాదవ్ నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు వికారాబాద్‌కు గవర్నర్ తమిళిసై రాక



విలేకర్ల సమావేశంలోమాట్లాడుతున్న భృంగీ విద్యాసంస్థల కార్యదర్శి ఎ.ప్రమీల

**వికారాబాద్, జనవరి 07, ప్రభాతవార్త:** పట్టణంలో భృంగీ పాఠశాలలో సోమవారం నిర్వహించే భృంగీ విద్యాసంస్థల 20వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరవుతున్నట్లు భృంగీ విద్యా సంస్థల కార్యదర్శి ఎ.ప్రమీల తెలిపారు. శనివారం భృంగీ పాఠశాలలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భృంగీ విద్యాసంస్థలు గ్రామీణ విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యనందించాలనే సత్సంకల్పంతో 2003 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందన్నారు. నేటికీ విద్యా సంస్థ ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు పూర్తి అవుతునందున వార్షికోత్సవాలు చాలా ఘనంగా నిర్వహించాలని విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ నిర్ణయించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళసైను ఆహ్వానించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడానికి రాష్ట్ర గవర్నర్ తమిళసై ఒప్పుకోవడం సంతోషంగా ఉందన్నారు. సుమారు గంటపాటు గవర్నర్ తమిళసై భృంగీ పాఠశాల ఆవరణలో ఉంటారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తగు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గవర్నర్ తమిళసై పాల్గొనే ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు వికారాబాద్ పట్టణ ప్రజలు సైతం పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు కుమార్ స్వామి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణాలకు విరాళం అందించిన కెఎస్ఆర్ ట్రస్టు


విరాళం అందిస్తున్న ట్రస్టు చైర్మెన్ శరత్‌కుమార్‌రెడ్డి.

**దోమ.జనవరి 7 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గొడుగోనిపల్లి గ్రామస్తులు గ్రామములో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం చేపట్టారు.గుడి నిర్మాణంపై గ్రామస్తులు కెఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ శరత్‌కుమార్‌రెడ్డి తెలియజేశారు.దింతో పనులు పూర్తి జరిపేందుకు తన వంతు సహాయంగా 50 వేల రూపాయలు నగదును గ్రామస్తులకు అందజేశారు.మండల పరిదిలోని ఉట్‌పల్లి తాండాలో కాళీ మాత గుడి నిర్మాణంనకై తాండావాసులు విరాళం కోరగా 25 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గొడుగోనిపల్లి గ్రామస్తులు,ఉట్‌పల్లి గ్రామస్తులు సర్పంచులు ఆంజనేయులు,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం....

**షాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :**
బాలుడు అదృశ్యమైన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన హుస్సెన్ కుమారుడు సల్మాన్(12) ఈనెల 5వ తేదిన మన్మర్రి గ్రామంలో రోజు మాదిరిగా పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి సాయంత్రం సమయంలో ఆడుకుంటానని వెళ్లాడు. అప్పటి నుండి బాలుడు కనిపించడం లేదని గ్రామంలో మొత్తం వెతికామని బాలుడి బాబాయి జావీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైన బాబు ఆచూకి తెలిస్తే షాబాద్ పోలీస్‌స్టేషన్ ఫోన్ నెం. 9440627257, 8712663450కి ఫోన్ చేయాలని ఇన్స్పెక్టర్ గురువ య్యగౌడ్ సూచించారు.

## విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

**-గురుకులాల కార్యాదర్శి రోనాల్డ్‌రోస్**


క్యాలండ్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ గురుకులాల కార్యాదర్శి రోనాల్డ్ రోస్, పీఈడీ అసోసియేషన్ సభ్యులు

**మొయినాబాద్, జనవరి 07, ప్రభాతవార్త :**
విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని తెలంగాణ గురుకుల విద్యాసంస్థల కార్యాదర్శి రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం హైద్రాబాద్‌లో బూర్గుల రామకృష్ణ భవన్‌లో పీఈడీ, పీఈటి ఫిజికల్ టీచర్ల అసోషియేషన్‌కు సంబంధించిన టేబుల్, క్యాలండర్‌ను దైరిని, ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురుకులాల కార్యాదర్శి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించి, వారి ఎదుగుదలకు కృషిచేయాలని ఆయన కోరారు, కాల్యండ్ అవిష్కరణ అనంతరం ఫిజికల్ ఉపాధ్యాయులు వారియ యొక్క సమస్యలను ఆయన దృష్టికి తీసుకెల్లారు, గ్రెడ్ 2 పీఈడీలను గ్రెడ్ 1 పీఈడీలుగా పదోన్నతులు కలిపించాలని, సిఆర్‌టీలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, 500 మంది పార్ట్‌టైమ్ ఫీఈటిలకు నెలసరి వేతనం కనిసం 18000వేలు ఇవ్వాలని కోరారు, ఈ సందర్భంగా కార్యదర్శి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ విద్యార్దుల భవిష్యత్ కోసం నిరంతం శ్రమిస్తున్న పీఈడీల, పీఈటీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకేళ్తానని చెప్పారు, విద్యార్దుల చదువుతోపాటు వారి శారీరక, మానసిక ఉల్లాసాన్ని కల్పించడానికి కృషిచేస్తున్న పీఈడీలను, పీఈటిలను ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ ఉపాధ్యాక్షులు కె.శ్రీనివాస్, కె.వాసు ప్రధానకార్యదర్శి లాలు, కోశాధికారి కిషన్, సంయుక్త కార్యదర్శులు చందర్‌నాయక్, వెంకటేశ్వర్లు, కార్యానిర్వహణ కార్యదర్శులు హరికిషన్, డి. నర్సయ్య తధితరులు పాల్గోన్నారు,

## చిన్న వయస్సులోనే పెద్ద మనస్సును చాటుకున్న విద్యార్థులు



వృద్ధాశ్రమంలోని వృద్దులతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు.

**షాద్‌నగర్, జనవరి 7, (ప్రభాతవార్త) :**
చిన్న వయస్సులోనే పెద్ద మనస్సును చాటుకున్న విద్యార్థులు పట్టణంలోని వృద్ధాశ్రమంలోని వృద్దులకు తమ వంతు సహాయంగా ఒక పూట అల్పాహారం, బియ్యం, పండ్లు, ఇతర నిత్యావసర సరుకులు అందజేసి వారి పెద్ద మనస్సును చాటుకున్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని కాకతీయ టాలెంట్ స్కూల్‌కు చెందిన నర్సరి, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనితో కొన్న సరుకులను పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతిరెడ్డి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... చిన్న వయస్సులోనే ఇతరులకు సహాయం చేసే గుణం ఏర్పాడితే వారు దేశానికే మంచి ప్రయోజకులు మారుతారని ఆమె అన్నారు. పాఠశాలలో విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేవిధంగా విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పుతున్నామని అన్నారు. పిల్లలకు ఇప్పటి నుంచే సంస్కారం, దయాగుణం, సంప్రదాయం పెద్దలంటే గౌరవం వంటి అలవాటు చేస్తేనే వారు భవిష్యత్తులో సేవ చేయడం వంటి పనులు చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా చిన్న వయస్సులోనే పెద్ద మనస్సును చాటుకున్న విద్యార్థులను వృద్ధాశ్రమంలోని వృద్దులు ఆశీర్వాదించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రుల, విదార్థులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా బిఎన్ఆర్ ట్రస్టు : చైర్మన్ శేఖర్‌రెడ్డి


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్య ం

**యాచారం, జనవరి 07 ప్రభాతవార్త**
పేద ప్రజలకు చేయూతనిస్తూ ఆపదలో అండగా నిలిచేటటువంటి బిఆర్ఎస్ ట్రస్టు తరపున శనివారం మండలంలోని నంది వనపర్తి గ్రామంలోని తెలగమల్ల రాములమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతున్న విషయం తెలుసుకుని మెరుగైన వైద్యం కోసం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బిఎన్ఆర్ ట్రస్టు చైర్ మన్ శేఖర్‌రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ఆయన చేసిన మేలు ఎన్నటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాధిక శేఖర్, బండి ఉమారాణి అలెగ్జాండర్, తెలగమల్ల అనిత రవీందర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్, నుకం మహేందర్, ముచ్చర్ల ప్రవీణ్, కొమ్ము ప్రవీణ్, కందుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్కపల్లిలో ఉచిత వైద్యశిబిరం

**మాడ్గుల,జనవరి07,ప్రభాతవార్త:-**మండలంలోని ఆర్కపల్లిలో ఆదివారం ఉచితవైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఏర్పుల జంగయ్య తెలిపారు. హైదరబాద్‌లో ఓనోస్ అసుపత్రి అధ్వరయంలో శిబిరం నిర్వహించి ఆర్థోపెడిక్, తదితరులు శిభిరాని విధిగా ఉపయోగిచుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమానికి గ్రామాస్తులు ఉపాయోగిచుకోవాలని అన్నారు.

## ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

**మహేశ్వరం, జనవరి 7, (ప్రభాతవార్త) :**
మండల పరిధిలోని ఎన్.డి.తాండ గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికై శనివారం సర్పంచి రాజు నాయక్‌తో కలిసి వైస్ ఎంపీపీ సునీత అంధ్యనాయక్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీ తండాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి మండల నిధులతో మరమ్మతు చేయిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక ఉప సర్పంచి ఊర్మిల రవినాయక్, వార్డు సభ్యులు, నాయకులు అంగోత్, రవినాయక్, గోపాల్‌నాయక్, జగన్, దన్ను నాయక్, రాందాస్, గోపి, హరియా, బద్య నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న వైస్ ఎంపీపీ, సర్పంచ్ తదితరులు

## బడిబయట పిల్లల సర్వే నిర్వహించిన సిఆర్‌పిలు



ఉపాధ్యాయులతో కలిసి సర్వే నిర్వహిస్తున్న సిఆర్‌పిలు.

**బొంరాస్‌పేట్, జనవరి7, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని ఏర్పుమళ్ళ, బురాన్‌పూర్ గ్రామాలలో శనివారం నాడు బడిబయటి పిల్లల సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడికి వెళ్ళే వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు బడిలో ఉండాలని సూచించారు. ఏర్పుమళ్ళ గ్రామంలో 7వ తరగతి పూర్తి చేసి 8వ తరగతి చదువుకునేందుకు కొడంగల్ వెళ్ళిన బాలిక తన చదువును మధ్యలోనే మానివేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులువిద్యార్థులను తిరిగి పాఠశాలకు పంపించే విధంగా తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఎం, ఉపాధ్యాయులు నీలకంఠం, సిఆర్‌పిలు బావుసింగ్, సోమ్లనాయక్, ఐఈఆర్‌పి వేణుగోపాల్ పాల్గోన్నారు.

### ఉపాధ్యాయుడిపై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలి

**-యుటీఎఫ్ నాయకులు రాజశేఖర్, గౌరారం గోపాల్**

**బొంరాస్‌పేట్, జనవరి7, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్‌పై విఎచ్‌పి, బజరంగదళ్ కార్యకర్తలు దాడిచేయం జరిగిందని వారిని వెంటనే శిక్షించాలనియుటీఎఫ్ అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి గౌరారం గోపాల్ డిమాండ్ చేశారు. మతసామరస్యాన్ని పెంపొందించాలని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించి దుండగులను శిక్షించాలని అన్నారు. గతంలో వినాయక చందా ఇవ్వలేదనే కక్షతో భజరంగ్‌దళ్ గుండాలు పాఠశాలకు వచ్చి నీవు పిల్లలకు దేవుడులేడని, సరస్వతి దేవిని నిందించాడాని పాఠశాలలో ఆందోళన చేపట్టడం జరిగిందని అంతేకాకుండా ఉపాధ్యా యున్ని ఊరేగింపుగా గుడికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. అతనికి బొట్టుపెట్టి క్షమాపణ చెప్పించి తీవ్రంగా అవమానించారని ఇలాంటి చర్య లకు పాల్పడిన వారిని పోలీస్‌లు వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## గెలుపే లక్ష్యంగా బిజెపి సమావేశాలు

**-బిజెపి మండల అధ్యక్షుడు మహిపాల్ ముదిరాజ్**



ఎన్నికైనవారికి నియామక పత్రాలు అందజేస్తున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల జనవరి 07, ప్రభాతవార్త :** 2023, 24 రాష్ట్ర ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బిజెపి కుల్కచర్ల మండల పార్టి అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు శనివారం కార్యవర్గ నాయకులను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడుగా కుల్కచర్ల మండలం అంతారం గ్రామానికి చెందిన పెరుమల్ల వెంకటేష్‌గౌడ్‌ను, మండల కార్యదర్శిగా టప్పు రాంచంద్రయ్యను కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్‌గౌడ్, పరిగి అసెంబ్లి ప్రదాన కార్యదర్శి నరసింహరెడ్డి, యువ నాయకుడు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, ప్రదాని మోది ప్రవేషపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి సంఘ్యం శ్రీనివాస్, యువమోర్చా మండల నాయకులు మహేష్, వెంకట్ తదితరులు పాల్గోన్నారు.

### బాధిత కుటుంబాలకు అండగా కెఎస్‌ఆర్ ట్రస్ట్

**-కెఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి**

**కుల్కచర్ల జనవరి 07, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని కెఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని రాంనగర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కావలి నర్సమ్మ కుటుంబాన్ని సందర్శించి వారి ఆరోగ్యవిషయాలు తెలుసుకుని 10,000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా కెఎస్‌ఆర్ ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు పరిగి నియోజకవర్గ పరిధిలో పేద కుటుంబాల్లో ఉంటూ ఉన్నత చదువులు చదవడం కోసం, అనారోగ్యంతో బాదపడుతున్న వృద్దులు, మహిళలు, యువకులు తేడా లేకుండా మా వంతు సహకారం అందిస్తూ ఉన్నామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను మరువలేనివని కొనియాడుతూ శాలువాతో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వెంకటయ్య, చిన్నయ్య, వెంకటేష్, గోవింద్, రాములు, మొగుల య్య, అంజిలయ్య, హన్మంతు, వెంకటయ్య, ఆశన్న, గురువీర, వేణు, వెంకటయ్య, ఆనంద్, పద్మ, బందెప్ప, హన్మప్ప, శేఖర్, అనంతప్పచాపలగూడెం సర్పంచ్ గండి లక్ష్మణ్, నరేష్ తదితరులు పాల్గోన్నారు.

## పోటీలు క్రీడాకారులకు పోటీతత్వాన్ని నేర్పుతాయి

**-బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త:** క్రీడలు యువతకు శారీరక దారుఢ్యంతో పాటు పోటీతత్వాన్ని నేర్పుతాయని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో అవుశాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శితో పాటు గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు దొంకెని బిక్షపతి గౌడ్‌లు పాల్గొని క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. గేలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో క్రీడాకారులు వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, కె. కుశలవరెడ్డి, కందకట్ల దయాకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డొంకెని శంకర్ గౌడ్, పన్నాల ప్రతాప్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, కవాడీ వామన్‌రెడ్డి, రాజారాం రెడ్డి, కరీం, ఉప్పల నాగరాజు, రాయల్, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అవుశాపూర్‌లో ఏపీఎల్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తదితరులు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**యాచారం, జనవరి 07 ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొప్పు సుకన్య భాషా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం సాధాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి ఐదుగురు ఎంపిటిసిలు, ఏడుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిపించారు. ఎంపిపి కొప్పు సుకన్య మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనుల విషయంలో అధికారులు రాజీపడకుండా నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. మండల వ్యవసాయాధికారి సందీప్‌కుమార్ మాట్లాడుతూ రైతుబంధు, రైతు భీమా పథకాలను గురించి వివరించారు. మండలంలో విద్యుత్ కోత, లోవోల్టేజి సమస్య అధికంగా ఉందని దీనిపై ట్రాన్స్‌కో అధికారులు స్పందించడం లేదని పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయమై ట్రాన్స్‌కో ఎఇ సందీప్‌కుమార్ మాట్లాడుతూ తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలన్నింటిని సకాలంలో పరిష్కరిస్తున్నానని, ఇకపై సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా సమాఖ్య ఏపీఎం సతీష్, ఏపీవో లింగయ్యలు ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను వెల్లడించారు. తక్కలపల్లి తండా సర్పంచ్ రమావత్ జగదీష్‌నాయక్ మాట్లాడుతూ కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యార్థులు, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. సమస్యను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కోతుల బెడద నుండి కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ టీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సుచరిత, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కాలే సంతోష మల్లేష్, దంతుక పెద్దయ్య, ఎండి హబీబుద్దీన్, మండలి భాషయ్య, చిర్ర యాదమ్మ, ఎంపిటిసిలు లక్ష్మమ్మ, బాబు, శారద శంకర్, శివలీల రమేష్, ఎంఈవో వెంకటరెడ్డి, ఆర్‌అండ్‌బి ఎఈ శ్రీహరి, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, జడ్పీటీసి, తహసీల్దార్, ఎంపీడీవోలు

## క్రీడలు మానసిక ఉల్లాసాని కలిగిస్తాయి : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



వాలీబాల్ టోర్ని ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొందుర్గు, జనవరి 7, (ప్రభాతవార్త) :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక ధృడత్వం పెంపొందుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 16వ ఆల్ ఇండియా వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలో యువకులందరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలే ప్రపంచంలో దేశానికి కీర్తి ప్రతిష్టలు తెస్తాయన్నారు. యువత చేడు మార్గంలో నడువకుండ మంచి మార్గంలో నడువాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. మారుమూల గ్రామంలో జాతీయ స్థాయి పోటీలను నిర్వహించటం గర్వించదగ్గ విషయమని నిర్వహకులను ఆయన అభినందించారు. వాలీబాల్‌ను సర్వీస్ ఇచ్చి ఆటను ప్రారంభించారు...

**- ట్రాక్టర్ ట్రాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే**

మండల సమాఖ్యకు ప్రభుత్వం నుంచి వచ్చిన ట్రాక్టర్ ట్రాలీని లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు.

**రైతు ఆగ్రో క్యాలెండర్ ఆవిష్కరణ**

మండల కేంద్రంలోని రైతు ఆగ్రో కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ ఎంపీడీఓ డాక్టర్ ఆంజనేయులు విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ, రాములుగౌడ్, మచ్చ సుధాకర్‌రావు, రెడ్డి నర్సింలు, దర్గా రాంచందర్, రాజా రామేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, కొమరబండ శ్రీశైలం, సర్పంచులు నర్సింహ్మారెడ్డి, ఆంజనేయులు, రాంరెడ్డి, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు జిల్లెల్ల ప్రవీన్‌తో పాటు యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజన్ రావడం తథ్యం

**-మహేశ్వరం అసెంబ్లీ సమన్వయకర్త (పాలక్) పొంగులేటి సుధాకర్‌రెడ్డి.**

**మహేశ్వరం, జనవరి 7, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాల, అవినీతి పాలనకు చరమగీతం పాడి బీజేపీ అధికారంలోకి వస్తుందని పేదల ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని బీజేపీ జాతీయ నాయకుడు మహేశ్వరం అసెంబ్లీ సమన్వయ కర్త (పాలక్) పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మెళనం తుక్కుగూడలోని కళాశ్రీ గార్డెన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ... పోలింగ్ బూత్ కమిటీల ప్రాధాన్యత గుర్తించి శక్తి కేంద్రాల బలోపేతం ద్వారా బీజేపీని అధికారంలోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. సరళ యాప్ అందుబాటులోకి తెచ్చి ప్రధాని నరేంద్రమోడి దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాలకు విస్తృత ప్రచారం కల్పించి ప్రజలందరికి లబ్ధి చేకూరుస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కమలం వికసిస్తుందన్నారు. కేసీఆర్ వైఫల్యాలను ఎండగట్టి గుజరాత్ మోడల్‌ను అమలు చేస్తామని స్పష్టం చేశారు. 22 నోటిఫికేషన్లు పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేస్తూ ఒక్క నియామకం కూడా చేపట్టలేదని అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ లో తెలంగాణ అంశాన్ని పక్కన పెట్టి బీఆర్ఎస్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రజలందరు మైనార్టీలతో సహ మోడీ వైపు చూస్తున్నారని కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు రావడం ఖాయమన్నారు. సమ్మెళనంలో బీజేపీ రాష్ట్ర నాయకులు టి. వీరేందర్‌గౌడన, వి. సుధాకర్‌శర్మ, జిల్లా అధ్యక్షుడు బొక్కనర్సింహ్మారెడ్డి, ఇ. దేవేందర్‌రెడ్డి, అనంతయ్యగౌడ్, మిద్దే సుదర్శన్‌రెడ్డి, టి. యాదీష్, కె. మధుమోహాన్, శంకర్‌రెడ్డి, ఎ. శ్రీవాణి, రాధాధీరజ్‌రెడ్డి, కాటం భాస్కర్‌గౌడ్, మధన్‌మోహాన్, ఆర్. లక్ష్మణ్, మందజ్యోతి, పి. సుదర్శన్‌యాదవ్, శ్రవణ్, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు బూత్ కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పాలక్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి

# మారుతున్న ఫ్లైఓవర్ రూపురేఖలు

**-ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించిన సర్పంచ్**

**నందిగామ జనవరి7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామ ముఖద్వారం ముఖ్యకూడలిలో ఎన్నో ఎళ్లుగా ఇరుకుగా ఉన్న రహదారిని ఇరువైపులా విస్తరిస్తూ చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి శనివారం ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించారు. పాత జాతీయ రహదారికి అనుకొని ఉన్న ముఖ్యకూడలి వద్ద నుండి గ్రామంలోకి వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బందులు కల్గకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆర్అండ్‌బి అధికారులు రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...చరిత్రలోనే మునుపెన్నడు లేని విధంగా ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో పాత జాతీయ రహదారిని సౌకర్యవంతంగా ఫోర్‌లైన్స్ చేపట్టారన్నారు. ఎంతమంది దిగజ్జ నాయకులు పరిపాలన చేశారు. కాని ఇంత భారీగా నిధులు తీసుకొచ్చిన దాకలాలు లేవన్నారు. మండల కేంద్రంలో అన్ని మౌలిక సదుపాయాలతో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధిలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌తో పాటు ఎంపిపి ఎం. ప్రియాంక, మండల ప్రజాపరిషత్ ప్రాదేశిక సభ్యులు, వార్డు సభ్యులు గ్రామస్థులు సహాయ సహకారం చేతనే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. అందరూ బాగుండాలి..అందులో నేనుండాలనే ఆలోచనతోనే ముఖద్వారం రహదారి విస్తరణ పనులను యజ్ఞంలా నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరిశీలనలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్, ఆర్అండ్‌బి అధికారి రాజశేఖర్, వార్డు సభ్యులు, జిల్లెల నవీన్ కుమార్ రెడ్డి, ఈశ్వర్ యాదవ్, నాయిబ్రహ్మణ సంఘం నాయకులు పి. బాల్ రాజు, ఖలీల్, తదితరులు ఉన్నారు.



నందిగామ ముఖ్యకూడలి ముఖద్వారంలో ఫ్లైఓవర్ రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ ఆర్అండ్‌బి అధికారులు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



తిరుపతి శ్రీవారి సన్నిదిలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు

**కొడంగల్, జనవరి 7ప్రభాతవార్త**

కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి శనివారం తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శనివారం పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌లతో కలసి ప్రత్యేక ప్రవేశ ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొడంగల్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, సౌభాగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకు న్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీఏసీఎస్ అధ్యక్షు లు కట్కం శివకుమార్‌గుప్త, మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ తదితరులున్నారు.

### విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**మాడ్గుల, జనవరి07, ప్రభాతవార్త:-** మండలంలోని ఆర్కపల్లి, గుడితాండ, అందుగుల, పల్లేతాండ, ప్రాతమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియన్, కేశ్యానాయక్ ఫౌండేషన్ ఆధ్వరంలో 5వ తరగతి విద్యార్థులకు నవోదయ, గురుకుల పాఠశాలకు ప్రవేశపరిక్షలకు కవలసిన పుస్తకాలను 10వ తరగతి విదార్యర్థులకు బోర్డు పరిక్షలకు పుస్తకాలను మాడ్గుల సిఐ కృష్ణమోహన్ పంపిణీ చేయించారు. ఈసందర్భంగా సిఐ కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు సంస్థవారు ఇచ్చిన పుస్తకలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కేశ్యానాయక్ ఫౌండేషన్ చైర్మెన్ సూర్యానాయక్, ప్రధానోపాద్యాయులు చంద్‌లాల్, శ్యామ్ సుందర్, లాక్కునాయక్, విజయలక్ష్మి తదితరులు పాల్గోన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న సిఐ కృష్ణ మోహన్

## ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ హరీష్

**షాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ట్రాఫిక్ కానిస్టేబుల్ హరీష్ తెలిపారు. శనివారం షాబాద్‌లోని హోళి స్పిరిట్ హై స్కూల్‌లో సైబరాబాద్ కమిషనర్, ట్రాఫిక్ డీసీపీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిబ్బంది హరీష్, రాజేష్, యూసుఫ్‌లు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... వాహనదారులు రోడ్డుపైన వాహనాలు నడిపించేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కార్లు నడిపించే వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపించడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనాలు పాటిస్తే అందరూ సురక్షితంగా గమ్యం చేరుకోవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 07, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గల వికలాంగులు ప్రభుత్వం నిర్వహిస్తున్న సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ మహేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేది నుంచి 13వ తేది వరకు మీ సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకునేందుకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హులైన వారు మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకుని వనస్థలిపురం, కొండాపూర్‌లో గల ధవాఖానాలకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి : డాక్టర్ లక్ష్మణ్

**నాగారంలో శక్తికేంద్రాల ఇన్‌చార్జీల సమావేశం**



**నాగారం జనవరి7, ప్రభాతవార్త :** పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల పని చేయాలని రాజ్యసభ సభ్యులు జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సాయి గౌడ్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీల శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమావేశం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాబోయే సంవత్సర కాలం పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేయాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గానికి నన్ను పాలక్‌గా నియమించారని పూర్తి సమయ కార్యకర్త విస్తారక్‌గా నియమిస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరచాలని కోరారు. స్థానిక ప్రజల సమస్యల పట్ల పోరాడి సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. మున్సిపాలిటీలో బూత్ స్థాయి అన్ని కమిటీల పూర్తి కావాలని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఘనపురం శ్యాంసుందర్ శర్మ, మున్సిపల్ అధ్యక్షుడు బుద్ధవారం వేణుగోపాల్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి, 4వ. వార్డు కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మీ, నాగారం మున్సిపాలిటీ పదాధికారులు, శక్తికేంద్ర ఇంచార్జీలు దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షుడు మొర నాగమల్లారెడ్డి, మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రాజుని పరామర్శించిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి



**చౌడాపూర్ జనవరి7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామానికి చెందిన రాజు హైదరాబాద్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుండగా చైన్ స్నాచింగ్ దొంగల దాడిలో గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, హైదరాబాద్‌లోని మెడికూర్ ఆస్పత్రికి చేరుకొని పరామర్శించారు. పోలీసు విధుల పట్ల అంకిత భావంతో పని చేసిన రాజు ధైర్యానికి మెచ్చుకొని రాజు త్వరగా కోలుకోవాలని రాజుకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పరామర్శించిన వారిలో జడ్పిటిసి రాందాస్, ఎంఈఓ హరిచంద్ర, ఎంపిపి సత్య హరిచంద్ర, నాయకులు రామ్ లాల్, వెంకట్, శంకర్, పలువురు నాయకులు ఉన్నారు.

### మండల స్థాయి క్రీడా పోటీలు....

**షాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 9,10వ తేదీల్లో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్రం మండల కోఆర్డినేటర్ దాదె మహేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు కక్కులూర్ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనే వారు సెల్ నెం. 9502728103 ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఉదయం 9గంటల వరకు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### అభివృద్ధికి నిధులు కేటాయించకపోతే జిల్లా పరిషత్‌ను రద్దు చేయాలి

**మేడ్చల్, జనవరి 7. ప్రభాతవార్త :** అభివృద్ధి నిధులు కేటాయించకపోతే మండల, జిల్లా పరిషత్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా పరిషత్ సమావేశంలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని నిలదీసినట్లు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి తెలిపారు. 15 వ ఆర్థిక సంఘం కేటాయించిన కేంద్ర ప్రభుత్వ నిధులను గ్రామ పంచాయతీలకు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడమేమిటని మంత్రిని, అధికారులను నిలదీయగా పొంతన లేని సమాదానం తెలియజేశారని పేర్కొన్నాడు. రాష్టంలోని అన్ని గ్రామాలను ప్రభుత్వమే అబివృద్ధి చేస్తుందని, అందుకు ఏ నిధులన వాడితే మని మంత్రి సమాదానం చెప్పడంలో ఆంతర్యమేమిటని అన్నారు. ప్రభుత్వమే అభివృద్ధి పనులు చేపడితే కేంద్ర ప్రభుత్వేమే చేయ్యొచ్చు కదా రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు, సర్పంచ్‌లు దేనికని, ఇది రాజ్యాంగ ఉల్లంగనే అవుతుంది కదా అని ప్రశ్నించాడు. ఎవరి పని వారు చేయాలని, రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ వ్యవస్థల ప్రకారం నడుచుకోవాలని, గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవటం ఎందుకుని, అలాంటప్పుడు జిల్లా, మండల పరిషత్‌లను రద్దు చేయాలని అన్నాడు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చౌడపూర్ జనవరి7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాసయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు టి. రామ్మోహన్ రెడ్డి శనివారం ఆస్పత్రికి వెళ్లి మాసయ్యను పరామర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని మాసయ్యకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మాసయ్యకు దైర్యం చెప్పారు.

